రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలి

- బస్తీ దవాఖానను పరిశీలించిన ఎమ్మెల్యే
- వైద్యసేవలపై 'బండారి' ఆరా

హెచ్‌బీకాలనీ అశోక్‌నగర్ బస్తీ దవాఖానలో రికార్డులు,మందులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కాప్రా/మల్లాపూర్, ఫిబ్రవరి 28: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా బస్తీ దవాఖానల వైద్యులు తమ వంతు కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి సూచించారు. శుక్రవారం మీర్‌పేట హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని హెచ్‌బీ కాలనీ అశోక్ నగర్ పల్లె దవాఖానను స్థానిక కార్పొరేటర్ జెర్రి పోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పల్లె దవాఖానలో అందుతున్నవైద్య సేవలగురించి వైద్యురాలు డాక్టర్ ప్రియాంకను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లె, బస్తీ దవాఖానల ద్వారా స్థానికులకు ప్రాథమిక వైద్య అవసరాల కోసం ఏర్పాటు చేశామని,పేద ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు లభించేలా వైద్యులు తమ వంతు కృషి చేయాలని ఆయన సూచించారు. డాక్టర్ పల్లవి మాట్లాడుతూ ప్రతిరోజు 70 నుంచి 80 మందికి ఓపీ సేవలను అందిస్తున్నట్టు తెలిపారు బుధవారం శనివారం చిన్నపిల్లలకి టీకాలు వేయడం, ప్రెగ్నెన్సీ వారికి రెగ్యులర్ చెకప్ చేస్తూ అవసరమైన వారికి కోరిన దవాఖానకు పంపిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు తార, గుమ్మడి జంపాలరెడ్డి, నిస్సార్ అహ్మద్, దండెం నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

● వరల్డ్ విజన్ సేవలు అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ రాజీవ్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాలులో వరల్డ్ విజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాసు, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రెడ్డి,సిసిఎస్ ప్రతినిధి పద్మా రెడ్డి,శాంసన్, ఎన్జీవో శ్యామలాదేవి, రన్ ఆస్, బీవీ కృష్ణ, నరేష్,బొల్లం జ్యోతి, నిసర్ అహ్మద్ గౌరీ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

● **ఉప్పల్:** ఉప్పల్ భగాయత్‌లోని కాలభైరవ ఆలయంలో అమావాస్య సందర్భంగా శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉప్పల్ బీఆర్‌ఎస్ నాయకులు నాగేశ్వరరావు, నాగరాజు, కిశోర్, బాలకృష్ణ ,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదాం

రాంపల్లి పాఠశాలలో పరిసరాలు శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ భాస్కర్ రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 28: ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా నాగారం మున్సిపాలిటీని తీర్చిదిద్దుకోవాలని కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని రాంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛసర్వేక్షణ్ కార్యక్రమంలో పాల్గొనాలని, చెత్త, ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తయారు చేయాలని అన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

రక్తదానం శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

మేడ్చల్, ఫిబ్రవరి 28 : రక్తదానం ప్రాణదానంతో సమానమని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి అన్నారు. కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ యూనిట్, మహావీర్ ఇంటర్నేషనల్ అండ్ తలసేమియా, సికిల్‌సెల్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్స్ సరోజా రెడ్డి, అనురాగ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీలత, పీఆర్వో రవి సుధాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రాజేశ్‌ఉన్నారు.

నేటి నుంచి ఏఐవైఎఫ్ సమావేశాలు

కాప్రా, ఫిబ్రవరి 28: ఈనెల 1, 2 తేదీల్లో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ఈసీఐఎల్ చౌరస్తా సమీపంలోని లయన్స్ భవనంలో జరుగనున్నా యని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టీ . సత్య ప్రసాద్ తెలిపారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో సాంకేతికత, అభివృద్ధి, నిరుద్యోగ సమస్య అంశాలపై సెమినార్ నిర్వహించ నున్నట్టు సదస్సుకు ప్రధాన వక్తగా శాస్త్రవేత్త, సామాజిక కార్యకర్త ఎం. కృష్ణ ప్రసాద్ హాజరు కానున్నారని అన్నారు. అనంతరం అన్ని జిల్లాల నుంచి వచ్చే ప్రతినిధులతో కౌన్సిల్ సమావేశాలు ఉంటాయని తెలిపారు.

కీసరగుట్టలో భక్తుల సందడి

కీసరగుట్టలోని గర్భాలయంలో మూలవిరాట్‌స్వామివారికి అన్నాభిషేకం

కీసర, ఫిబ్రవరి28:మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయం భక్తులతో కోలాహలంగా మారింది. భక్తులు స్వామివారి దర్శించుకొని మొక్కులను తీర్చుకున్నారు. శివలింగాలకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్వామివారి విమాన రథోత్సవం,స్వామివారిని డప్పు, బ్యాండ్ మేళాలతో విమాన రథోత్సవంలో భారీ ఊరేగింపుగా తీసుకెళ్లారు.భక్తులు అడుగడుగునా స్వామివారిని స్వాగతం పలికారు.కీసరగుట్ట ఆలయ ప్రాంగణం నుంచి నందీశ్వరుడి వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లారు.గర్భాలయంలోని శ్రీ మూలవిరాట్‌స్వామి వారికి ఆలయ చైర్మన్ తటాకం నారాయణశర్మ వేదపండితులతో కలిసి అన్నాభిషేకంను నిర్వహించారు.

కీసరగుట్టలో నేడు...

ఈనెల1వ తేదీన ఉదయం 5.30గంటల నుంచి స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, కల్యాణమంటపంలో సామూహిక అభిషేకాలు, ఉదయం 11గంటలకు యాగశాలో పూర్ణాహుతి, పండితసన్మానం తోమహాశివరాత్రిబ్రహ్మోత్సవాలు ముగింపు.

ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో క్రీడలు ప్రారంభం

ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో క్రీడలను శుక్రవారం ఆలయ చైర్మన్ తటాకం నారాయణశర్మ లాంచనంగా ప్రారంభించారు. ఈ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు శనివారం బహుమతులను ప్రదానం చేస్తారు.

నాలాపై కప్పు శాస్త్రీయ పద్ధతుల్లో నిర్మించాలి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 28: నాలా పైకప్పు శాస్త్రీయ పద్ధతుల్లో నిర్మించాలని మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మల్కాజిగిరి మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో ఎస్పీనగర్ లో జరుగుతున్న స్లాబ్ నిర్మాణ పనుల వల్ల వరద ముప్పు సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని డీసీకి మాజీ కార్పొరేటర్ వివరించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్ మాట్లాడుతూసర్దార్ పటేల్ నగర్ స్ట్రీట్ నెంబర్ 2 లో నాలా పైకప్పు (స్లాబ్) తొలగించి మరల నూతనంగా 40 ఫీట్ల వెడల్పుతో పైకప్పు(స్లాబ్) నిర్మిస్తున్నారని అన్నారు . వర్షాకాలంలో నీటి ప్రవాహం పెరిగి కాలనీ లోని స్ట్రీట్ నెంబర్ 1,2 & 3 లో ఉన్నటువంటి ఇళ్లలోకి నాలా లోని మురుగునీరు చేరి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు వస్తాయని అన్నారు . ఈ కార్యక్రమంలో ఈ ఈ లక్ష్మణ్, డి ఈ మహేశ్, ఏ ఈ నవీన్, జాకబ్,రాజు,విశ్వనాథం,కమల్, సత్యనారాయణ,మధుస్వాతి, పుష్పమ్మ, అనిత, నరసమ్మ, ఏమీనా, లలిత, స్వప్న, ముంతాజ్, లేఖ, అనురాధ, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ పటేల్ నగర్‌లో నాలా పైకప్పు నిర్మాణం వల్ల వచ్చే సమస్యలను డీసీకి వివరిస్తున్న మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

బోడుప్పల్, ఫిబ్రవరి 28: బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధి ఇందిరానగర్ సబ్ స్టేషన్ పరిధిలోని మణికంఠనగర్, వివేకానందనగర్, సాయి లక్ష్మీనగర్, లెక్చరర్స్ కాలనీ, ఎన్ఏఎన్ కాలనీ, ఐపీసిటీ కాలనీ, భీమ్ రెడ్డి నగర్ కాలనీ, అనఘాపురి కాలనీలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా బొల్లిగూడెం ఫీడర్ పరిధిలోని అంజయ్యఎంక్లేవ్, అమ్మసాని వెంకట్ రెడ్డి నగర్, ఎస్‌బీఆర్ కాలనీ, టెలిఫోన్ కాలనీ, రాజలింగంకాలనీ, సూరజ్ నగర్ కాలనీ, మహాలక్ష్మి నగర్ కాలనీ, బాలాజీ నగర్ కాలనీలో ఉదయం 10:30 నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వేణుగోపాల్ వెల్లడించారు.

ఉప్పల్ : హబ్సిగూడ డివిజన్ పరిధిలో 11 కేవీ ఐఎస్ఐ ఫీడర్ పరిధిలోని రవీందర్ నగర్ లేన్ నెంబర్ 5 నుంచి 27 వరకు ఉదయం 11:30 నుంచి 12 గంటల వరకు ,అదేవిధంగా 11 కెవి రవీందర్ నగర్ ఫీడర్ పరిధిలోని జేఎస్ఎన్ కాలనీ, ఎస్ఎస్ నగర్, మహేశ్వరి నగర్ , రవీంద్రనగర్ పార్ట్ ప్రాంతాల్లో ఉదయం 10:30 నుంచి 11 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ఏఈ విగణేశ్ తెలిపారు. అదేవిధంగా నాచారంలోని హెచ్ఎంటీ ఫీడర్ పరిధిలోని హెచ్ఎంటీ నగర్ స్ట్రీట్ నంబర్ 2 నుంచి 12 , బాపూజీ నగర్, సరస్వతి కాలనీ, సాయి దుర్గ కాంప్లెక్స్, హైకోర్టు కాలనీ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి 11:30 గంటల వరకు విద్యుత్ ఉండదని ఉప్పల్ సెక్షన్ ఏఈ నిఖిల్ తెలిపారు. కళ్యాణపురి లీడర్ పరిధిలోని జహీద్ నగర్, బ్యాంక్ కాలనీ, ఇందిరా నగర్, అంబేద్కర్ నగర్, సీతారాం కాలనీ, ఈస్ట్ అండ్ నార్త్ కళ్యాణపురి, బాలాజీ ఎంక్లేవ్, రాఘవేంద్ర కాలనీ, టీచర్స్ కాలనీ, అజ్మత్ నగర్ ప్రాంతాల్లో ఉదయం10 నుంచి విద్యుత్ ఉండదన్నారు. అదేవిధంగా ఎగ్‌వుడ్ ఫీడర్ పరిధిలోని ఐడిఏ మున్సిపల్ ఆఫీస్, స్టేడియం రోడ్ ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి 11:30 గంటల వరకు, ఘట్కేసర్ ఫీడర్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీ , బీరప్ప గడ్డ, ఓల్డ్ భరత్ నగర్, న్యూ భారత్ నగర్, శ్రీనగర్ కాలనీ, కావేరి నగర్, ధర్మపురి కాలనీ ప్రాంతాల్లో మధ్యాహ్నం 1:30 నుంచి 2:30 వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు చెప్పారు. శ్రీరాంనగర్, ఆదర్శనగర్ పరిధిలో ఆదర్శనగర్, వెంకటేశ్వర కాలనీ , ఆనంద్ నగర్ , మెక్ డోల్ కాలనీ, న్యూ హేమ నగర్, పద్మావతి కాలనీ , వెస్ట్ బాలాజీ హిల్స్ ప్రాంతాల్లో మ ధ్యాహ్నం 3 గంటల నుంచి 4:30 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఈసీఐఎల్ పరిశ్రమలో నిర్వహించిన స్వచ్ఛ పక్వాడ కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు, అధికారులు తదితరులు

చర్లపల్లి, ఫిబ్రవరి 28: కార్మికులు, ఉద్యోగులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఇతరులకు ఆదర్శంగా నిలువాలని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఈసీఐఎల్)సీఎండీ అనురాగ్‌కుమార్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈసీఐఎల్ పరిశ్రమలో స్వచ్ఛ పక్వాడ ముగింపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు డీఏఈ కేంద్రియ విద్యాలయంలో సైన్స్ దినోత్సవ వేడుకలకు ఐఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రఘురెడ్డితో కలిసి ఆయన హాజరైయ్యారు. అనంతరం అధికారులు పరిశ్రమ ఆవరణలో మొక్కలు నాటి కార్మికులు, ఉద్యోగులకు పీపీఈ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముంబై సీటీఓ కృష్ణకాంత్, ఈసీఐఎల్ అధికారి కృష్ణ కుమార్‌లతో పాటు వివిధ విభాగాల అధికారులు, కార్మికులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మారుతి భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్‌పై చర్యలు తీసుకోవాలి

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 28 : మారుతి భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్‌ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. డిస్ట్రిబ్యూటర్‌పై చర్యలు తీసుకోవాలని శుక్రవారం మేడ్చల్ జిల్లా పౌరసరఫరాల అధికారిణి సుగుణ బాయ్‌కి యూనియన్ నాయకులతో కలసి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ సలహాదారులు చామకూర రాజు, కె వి గౌడ్, యూనియన్ ఉపాధ్యక్షులు ఎండి యునుస్, హర్షిత్, కుమార్, వేణు, రమేష్, రాజు పాల్గొన్నారు.

రంజాన్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏసీపీ రాములు

శామీర్‌పేట,ఫిబ్రవరి28: రంజాన్ పండుగ రోజులను శాంతియుతంగా జరుపుకోవాలని పేటబషీరాబాద్ ఏసీపీ రాములు సూచించారు. రంజాన్ ప్రారంభం కానున్న సందర్భంగా శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రం జాన్ పండుగ సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలను ఇతర వర్గాలకు ఇబ్బంది కల్గకుం డా జరుపుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి, శాంతిభద్రతలకు భంగం కల్గించవద్దన్నారు.కార్యక్రమం లో సీఐ శ్రీనాథ్, డీఐ గంగాధర్, పరశురామ్, దశరత్, పలు పార్టీల నేతలు, ముస్లింలు పాల్గొన్నారు.

భార్యభర్త గొడవ..భర్త అదృశ్యం


తిరుపతిరావు(ఫైల్)

జవహర్‌నగర్, ఫిబ్రవరి 28: భార్యభర్తల గొడవ కారణంగా భర్త అదృశ్యమయ్యాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి అంబేద్కర్ నగర్‌లో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్‌నగర్‌లో తన్నీరు తిరుపతిరావు(32), భార్య అనిత, కుటుంబసభ్యులతో కలిసి నివసిస్తున్నారు. ఇటీవల భర్త తిరుపతి రావు మద్యానికి బానిసై భర్యను నిత్యం వేధింపులకు గురిచేస్తుండేవాడు. గతనెల 28న ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్ళిన తిరుపతిరావు... మద్యం తాగి భార్య అనితకు వీడియోకాల్ చేసి నా గురించి ఎవరూ ఆలోచించవద్దని..నేను నా జీవితాన్ని అంతం చేసుకుంటానని చెప్పాడు. ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు తిరుపతిరావు కోసం వెతికినా సమాచారం లభించలేదు. భార్య అనిత జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సైన్స్ వైజ్ఞానిక రంగాల్లో విద్యార్థులు రాణించాలి

- పలు చోట్ల జాతీయ సైన్స్ దినోత్సవం
- సీవీరామన్ చిత్రపటాలకు నివాళి
- ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శనలు

అల్వాల్ లోని రాష్ట్రపతి నిలయంలో జరుగుతున్న వైజ్ఞానిక ప్రదర్శనకు బయలుదేరుతున్న విద్యార్థులు.

మేడ్చల్‌లోని న్యూలిటిల్ లిల్లీ హైస్కూల్‌లో విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు తిలకిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ మంజులా ప్రకాశ్

డ్రోన్ సర్వే వివరాలు తెలుసుకుంటున్న విద్యార్థులు

మల్కాజిగిరి, ఫిబ్రవరి 28: సైన్స్ వైజ్ఞానిక రంగాల్లో విద్యార్థులు రాణించాలని ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ సూచించారు. శుక్రవారం అల్వాల్‌లోని రాష్ట్రపతి నిలయంలో జరుగుతున్న వైజ్ఞానిక ప్రదర్శనలో అల్వాల్ పరిసర ప్రాంతాల విద్యార్థులు హాజరై సైన్స్‌కు ఆరాధ్యుడు సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితాకిషోర్ ,రమేశ్‌అనిల్ కిశోర్ , యాదగిరి గౌడ్, పవన్ కుమార్, చరణ్ గిరి, శ్రీనివాస్, అరుణ్, మల్లేష్, హనుమంతు, టీచర్స్ మేరీ, రాధిక, చెన్నయ్య పాల్గొన్నారు.

● **మేడ్చల్ కలెక్టరేట్:**నాగారం ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన సైన్స్‌డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, ప్రధానోపాధ్యాయులు పీసీ రాములు జ్యోతి ప్రజ్వలన చేసి ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి,సుమతి, మాలోత్ నాయక్, రఘు, పాండు రంగారెడ్డి, వందన, వరమ్మ, ఏ.సంధ్యారాణి, బి. సంధ్యారాణి, పద్మ, గాయత్రి, భారతీ లక్ష్మీ,సంజయ్ రాణిలు, వలంటీర్స్ స్వప్న, శ్రీవిద్య అల్కా, ఉపాధ్యాయులు వనజ, అరవింద్ కుమార్, రమా సత్యశ్రీ, కమల,విమల పాల్గొన్నారు.

● **కాప్రా:** జాతీయ సైన్స్ డే సందర్భంగా కాప్రాలో 2కే రన్ నిర్వహించారు. కుషాయిగూడ ఇండస్ట్రియల్ ఏరియాలోని జన విజ్ఞాన వేదిక కార్యాలయం నుంచి పరిమళానగర్, కాప్రా, భవాని నగర్, కుషాయిగూడ ఇండస్ట్రియల్ ప్రాంతాల మీదుగా 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర చెకుముకి కన్వీనర్ ఆనంద్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముప్ప శ్రీనివాస్, గురు బ్రహ్మరెడ్డి, నరసింహా రావు ,మాల్యాద్రి ,నాగేశ్వర రావు, వెంకట్రామయ్య, రవి, సోమయ్యచారి, రామ్మోహన్ రావు,ప్రభాకర్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

● **మేడ్చల్:** మేడ్చల్ పట్టణంలోని న్యూ లిటిల్ లిల్లీ హైస్కూల్‌లో శుక్రవారం సైన్స్ దినోత్సవం సందర్భంగా విజ్ఞాన మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సైన్స్ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శాంతి, సైన్స్ టీచర్లు సమీరా, గాయత్రీ పాల్గొన్నారు.

● **ఉప్పల్:** ఉప్పల్‌లోని సర్వే ఆఫ్ ఇండియాలో సైన్స్ డేను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల ప్రదర్శనలు చేపట్టారు. పలు విద్యాసంస్థల విద్యార్థిని విద్యార్థులు హాజరై సర్వే ఆఫ్ ఇండియాలో చేస్తున్న విజ్ఞాన సంబంధించిన యంత్రాలు, పరికరాలను గురించి తెలుసుకున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చేపడుతున్న సర్వేకు సంబంధించిన స్వామిత్వ, నక్ష సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ సర్వేర్ జనరల్ జీ. వరుణ కుమార్, డిప్యూటీ సర్వేయర్ జనరల్ పంకజ్ మిశ్రా హాజరై సైన్స్ డేను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సర్వేయర్ సంతోష్ , పంకజ్ సింగ్ కలాం, ఆఫీసర్ సర్వేయర్ రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

నాగారం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ను తిలకిస్తున్న మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

సమస్యలు పరిష్కరించాలి

ఉప్పల్, ఫిబ్రవరి 28: నాచారం డివిజన్ సమస్యలపై జోనల్ కమిషనర్‌ను కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. చేపట్టాల్సిన అభివృద్ధి పనుల విషయమై జడ్సీతో చర్చించారు. సుమారు కోటి 50 లక్షల రూపాయలతో నాచారంలో నిర్మించిన వార్డు కార్యాలయానికి లిఫ్ట్ సౌకర్యం లేకపోవడంతో ప్రారంభించలేదని తెలిపారు. లిఫ్ట్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. నాచారం డివిజన్లో 4 ఓపెన్ జిమ్ములు ఏర్పాటు చేయాలన్నారు. హెచ్ఎంటీ నగర్ చెరువు కట్టపై నెలకొన్న పిచ్చి మొక్కలు అలాగే చెత్త ను తొలగించాలని కోరామన్నారు.జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రేపటి వరకు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవాలు

రామంతపూర్ ,ఫిబ్రవరి 28: రామంతపూర్ కామాక్షిపురం సంజీవ హనుమాన్ ఆలయంలో ఈనెల 2తేదీ వరకు ధ్వజ స్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటీ అధ్యక్షులు గాది నాగరాజు, ప్రధాన కార్యదర్శి బాలా చారి తెలిపారు. కార్యక్రమానికి ఆలయంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేసినట్లు వారి పేర్కొన్నారు.

సేవ్ గురుకుల్ ఉద్యమంలో భాగస్వాములు కావాలి

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 28: సేవ్‌గురుకుల్ ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ప్రముఖ న్యాయవాది అంకం సురేశ్ కుమార్ యాదవ్‌అన్నారు. ఘట్ కేసర్ పట్టణంలో శిథిలావస్థలోకి చేరుకున్న గురుకుల్ విద్యాలయాన్ని అభివృద్ధి చేసి పూర్వ వైభవం తీసుకురావాలని మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ చేపట్టిన ఉత్తరాల ఉద్యమంలో పూర్వ విద్యార్థి అంకం సురేశ్ కుమార్ యాదవ్ శుక్రవారం ముఖ్యమంత్రి, మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఉత్తరాలను పోస్ట్ చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కంది ప్రేమ్ కుమార్, కొత్తకొండ వెంకటేశ్, మల్లారెడ్డి, కృష్ణ, శ్రీనివాస్, రాంరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘట్ కేసర్ పోస్ట్ ఆఫీస్ వద్ద సేవ్ గురుకుల్ ఉత్తరాలను పోస్ట్ చేస్తున్న సురేశ్ కుమార్ యాదవ్, పూర్వ విద్యార్థులు.

ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మల్కాజిగిరి ఫిబ్రవరి28: ఎల్ఆర్ఎస్ స్కీంను సద్వినియోగపరచుకోవాలని అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శుక్రవారం అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ స్కీంను డీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ ఇండ్ల యజమానులు వాణిజ్య భవనాల యజమానులు సకాలంలో పన్నులు చెల్లించాలని అన్నారు.ఇప్పటికే పన్నులు చెల్లించకుండా బకాయి పడిన వారికి నోటీసులు జారీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ టెన్ టెన్ సూపర్ ఇంటెండెంట్ స్వామి, నారాయణ పాల్గొన్నారు.

జర్నలిస్టుకు ఆర్థిక సాయం

మల్లాపూర్, ఫిబ్రవరి 28: కాప్రా సర్కిల్ హెచ్ బీ కాలనీ రాజీవ్‌నగర్‌లో నివసించే మహిళా జర్నలిస్టు మమత తండ్రి కన్నయ్య ఇస్తారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో కాప్రా పాత్రికేయులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. విలేకరులు స్థానిక కార్పొరేటర్ జే.ప్రభుదాస్‌తో కలిసి మమత నివాసానికి వెళ్లి పరామర్శించి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి చేతులమీదుగా రూ.14వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జీ. శ్రీనివాస్ రెడ్డి, పాత్రికేయులు పాల్గొన్నారు.

డబుల్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

శామీర్ పేట్, ఫిబ్రవరి 28: డబుల్ బెడ్ రూమ్స్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మురహరిపల్లి లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను శుక్రవారం ఆయన సందర్శించి, కాలనీ వాసులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, పారిశుధ్యం, మరమ్మతు సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అధికారులు నర్సింగ్ రావు, మాజీ ఎమ్మెల్యే శోభ, ఎంపీపీల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, బీజేపీ రూరల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, కాలనీ వాసులు పాల్గొన్నారు.


డబుల్ ఇండ్ల కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

SUIT SUMMONS
Date: 24/02/2025
IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT : MEDCHAL
O.S.No. 52 of 2025
Between:
Koyyada Ilamma & 3 others ...Plaintiffs
And
The District Collector and others ...Defendants
To whom soever concerned (All Concerned)
Whom soever concerned please take notice that the above Plaintiffs filed the above said case to declare the Koyyada Narasimha is a death person, to declare the plaintiffs are the legal heirs of the deceased Koyyada Narasimha and to declare the Plaintiffs are entitled for the properties of Koyyada Narasimha and other reliefs. The above case is posted on 20/03/2025 for calling objections if any, if those who are having any objection/s may appear before the **Hon'ble Additional Senior Civil Judge Medchal-Malkajgiri District at Medchal on 20/03/2025 at 10-30 A.M.** personally or through counsel, otherwise the matter will be decided as treating no objections.
(By order of the Court)
T.SHIVA KUMAR, B.VINOD KUMAR, Advocates
Flat No. 105, 2nd Floor, Shiva Ganesh Nilayam, Near Medchal Court Complex, Medchal Municipality, Medchal-Malkajgiri District-501 401,
9346444426 & 9849915584.